క్లుప్తంగా

సాగునీరు విడుదల చేయాలి

ఆత్మకూరు(ఎం) : ఆత్మకూరు(ఎం) మండలానికి బునాదిగానికాల్వ ద్వారా సాగునీరు విడుదల చేయాలని జెడ్పీటీసీ పూర్ణచందర్ రాజు కోరారు. బుధవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. వారి వెంట యాస ఇంద్రారెడ్డి, కుసుమంచి హరిశ్చంద్ర తదితరులున్నారు.

మైక్‌సెట్ బహూకరణ

రాజాపేట: మండలంలోని దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలకు బుధవారం డాక్టర్ కటుకం భాస్కర్ రూ. 40వేల విలువ గల మైక్‌సెట్‌ను బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నరసింహాచారి, రవీందర్, శ్రీనివాస్, ఎలేందర్ రెడ్డి, కనకయ్య, దేవి, విజయ, మధు తదితరులు పాల్గొన్నారు.

రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



మాట్లాడుతున్న కసిరెడ్డి మణికంఠ

భువనగిరిటౌన్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. యాదగిరిగుట్టలో యాదాద్రి పుణ్యక్షేత్రం ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, జిల్లా సమితి సభ్యులు మారపాక లోకేశ్వర్, చందు, రామ్ చరణ్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ హరికృష్ణ

చౌటుప్పల్ రూరల్: దివిస్ పరిశ్రమ ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ తహసీల్దార్ హరికృష్ణ కోరారు. చౌటుప్పల్ మండలంలోని రెడ్డిబావి గ్రామంలో దివిస్ పరిశ్రమ రూ9.73 లక్షలతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను బుధవారం ఆయన ప్రారంభించి, గ్రామస్తులకు వాటర్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, గ్రామస్తులు నందగిరి శ్యాంప్రసాద్, పరమేష్, దివిస్ ప్రతినిధులు వంశీకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యం కోల్పోవద్దు



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి

చౌటుప్పల్: శరీరంలోని వైకల్యం పట్ల బాధితులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. కండర క్షీణత, వెన్నెముక వైకల్య బాధితులు 50మందికి కర్నాటి స్వప్న-అనిల్‌ల కుమారుడు ఇషాన్ రాజా సహకారంతో సమకూర్చిన నిత్యావసర సరుకులను బుధవారం చౌటుప్పల్‌లో ఏసీపీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ, సిలివేరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్టులు పంపిణీ

రాజాపేట: మండలంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ప్రధానోపాధ్యాయుడు పెంటపర్తి మాధవరెడ్డి తన తల్లి జ్ఞాపకార్థం టై, బెల్టులు, ఐడీ కార్డులను మాజీ ఎంపీటీసీ బుడెగె రేణుక పెంటయ్య గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు రజిత, సుజాత పాల్గొన్నారు.

పాడి రైతు అదృశ్యం

గుండాల: పాడి గేదె మృతిచెందడంతో మనస్తాపానికి గురైన రైతు ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. ఈ ఘటన గుండాల మండలం వంగాల గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వంగాల గ్రామానికి చెందిన కొప్పుల అశోక్‌రెడ్డికి రెండు పాడి గేదెలు ఉన్నాయి. ఈనెల 9వ తేదీన గేదెల పాలు పిండడానికి తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా.. ఒక గేదె అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అశోక్‌రెడ్డి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. నాలుగైదు రోజులుగా ఎంత వెతికినా అశోక్‌రెడ్డి ఆచూకీ లభించకపోవడంతో బుధవారం అతడి భార్య అరుణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి. సైదులు తెలిపారు.

‘పంద్రాగస్టు’ పరేడ్‌కు రెడీ..

- భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాట్లు
- జాతీయ పతాకం ఆవిష్కరించనున్న శాసన మండలి చైర్మన్ గుత్తా



వేడుకలకు సిద్ధం చేసిన కళాశాల మైదానం



పోలీస్ పరేడ్ గ్రౌండ్

సాక్షి,యాదాద్రి: జిల్లాలో స్వాతంత్ర్య వేడుకలు అట్టహాసంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వేడుకలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 9.30 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. అనంతరం ఉదయం 9.35 గంటలకు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. 9.45 గంటలకు జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 10 గంటల నుంచి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 10.30 గంటలకు శకటాల ప్రదర్శన, 10.45కు ఆస్తుల పంపిణీ, 11 గంటలకు ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి జిల్లా ఉత్తమ సేవా అవార్డులు అందించనున్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిని వివరిస్తూ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించనున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరు కానున్నారు.

సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



విద్యాసరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: విద్యార్థి దశ నుంచే దేశ భక్తి, సేవాగుణాన్ని అలవర్చుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా సరస్వతి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా తాము చదువుకున్న పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థులు అభినవ యూత్‌సభ్యులను వారు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్సింహారావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కౌన్సిలర్లు దారెడ్డి మంజులవేణురెడ్డి, భోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు, నాయకులు తడక వెంకటేశం, పాక మల్లేశం, భారత లవకుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, అభినవ యూత్ అధ్యక్షుడు వర్కాల గణేశ్, ఉపాధ్యక్షుడు జోగు రవీందర్, కార్యదర్శి గంజి నర్సింహ, కొయ్యడ లింగస్వామి, వల్లాల బాల్‌రాజు, ప్రసాద్, పద్మరుషి, రచ్చ శేఖర్, సుంకి సాయికుమార్, సిద్దుల దయాకర్, బాలకృష్ణ, గుండు శ్రీధర్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..

పోచంపల్లికి సబర్బన్ బస్సులను నడపాలని పట్టణ కేంద్రానికి చెందిన చింతకింది కిరణ్ ఎంపీ, ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా మినిమం పే స్కేల్ అమలు చేయడంతో పాటు రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. వెంకటరమణ కాలనీ, ఆదర్శనగర్‌లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని కొంక లక్ష్మీనారాయణ, ముసునూరి యాదగిరిలు ఎంపీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మునుగోడు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి, విద్యుత్ సమస్యలు, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యానికి సంబంధించిన విషయాలపై చర్చించారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కమిటీలు, బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. కమిటీల ద్వారా బెల్ట్ షాపులు, గంజాయి నిర్మూలించి, అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేమ్‌చందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు వీరమళ్ల భానుమతి, వెంకటేశం, పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, కరెంటోత్ శ్రీనివాస్, మందుగుల బాలకృష్ణ, జక్కలి ఐలయ్య, దోనూరి జైపాల్‌రెడ్డి, నర్సింహ, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లెపల్లిలో ఆరోగ్య మేళా



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులు

భువనగిరి రూరల్: మండలంలోని బొల్లెపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆరోగ్య మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని, వైద్యాధికారి డాక్టర్ యామిని, ఎంపీడీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. స్థానిక హెల్త్ అసిస్టెంట్లు వినోద, భాగ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతా నుంచి నగదు మాయం

భువనగిరి క్రైం: మండలంలో బండసోమారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన మొబైల్‌కు వచ్చిన లింక్ ఓపెన్ చేయడంతో అతని బ్యాంకు ఖాతా నుంచి రూ.40వేలు మాయమైన ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన కొల్తురి బాలరాజు ఫోన్‌కు పార్ట్‌టైమ్ జాబ్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఓ గుర్తు తెలియని వ్యక్తి లింక్ పంపించాడు. దానిని బాలరాజు ఓపెన్ చేయడంతో అతని బ్యాంకు ఖాతా నుంచి రూ.40వేలు పోగొట్టుకున్నాడు. ఈమేరకు బుధవారం ఆయన పోలీసులను ఆశ్రయించాడు. అదేవిధంగా రాయగిరికి చెందిన శనిగల నర్సింగ్‌రావు యాప్ ద్వారా లోన్ వస్తుందని గుర్తు తెలియని వ్యక్తి అతడి ఫోన్‌కు మెసేజ్ పెట్టాడు. అతని మాటలు నమ్మిన నర్సింగరావు తన వివరాలు తెలియజేశాడు. దీంతో అతని అకౌంట్ నుండి రూ.36 వేలు మాయమయ్యాయి. ఈమేరకు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఐటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్ తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

ఆత్మకూరు(ఎం): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధిలో బాధపడుచున్న చిన్నారుల కోసం గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఎస్ఐ కృష్ణయ్య బుధవారం తెలిపారు.

మాజీ ఎంపీటీసీకి నివాళి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మాజీ ఎంపీటీసీ గడ్డమీది ముత్యాలమ్మ మృతి చాలా బాధాకరమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం ఆమె మృతదేహాన్ని బీర్ల ఐలయ్య సందర్శించి, నివాళులర్పించారు.

రాజాపేటలో..

రాజాపేట: మండలంలోని సింగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంపు బాలలింగయ్య మృతి చెందాడు. ఆయన మృతదేహానికి బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



ముత్యాలమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న బీర్ల ఐలయ్య

మందులు అందుబాటులో ఉంచాలి

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే



రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆలేరురూరల్ : ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ హనుమంతు కె.జెండగే బుధవారం సందర్శించి వివిధ విభాగాల్లో తనిఖీలు నిర్వహించారు. వార్డులకు వెళ్లి రోగులతో ముచ్చటించి వైద్య సేవలపై ఆరా తీశారు. మందులు, మెడికల్ కిట్‌లు అందుబాటులో ఉంచాలని డాక్టర్లకు సూచించారు. జ్వరం కేసులు ఎక్కువగా ఏ ప్రాంతం నుంచి నమోదవుతున్నాయో గమనిస్తుండాలని పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు: మండల కేంద్రానికి చెందిన గూడెపు బాబు (50) గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రీ సంఘం యూనియన్ కార్మికులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.5 వేలను అందజేశారు. వారిలో తాపీ మేస్త్రీ సంఘం యూనియన్ అధ్యక్షుడు పనికెర సత్తయ్య, ఉపాధ్యక్షుడు బోడ పాండు, రవి, బోడ పాండు, నర్సింహ, ఎల్లయ్య, ఈదయ్య ఉన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ

భూదాన్‌పోచంపల్లి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో బోదిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, చింతల రామకృష్ణ, కేమ విష్ణుమూర్తి, కొండమడుగు మల్లేశ్, చిలువేరు బాలనర్సింహ, రాజశేఖర్, బాలాజీ, గునిగంటి రమేశ్‌గౌడ్, బొడిగె లింగం, దబ్బికార్ సాహేశ్, బాల్‌నర్సింహ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న బోదిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ సభ్యులు

హర్ ఘర్ తిరంగా ర్యాలీ



సంస్థాన్ నారాయణపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, విద్యార్థులు

భువనగిరి: హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా బుధవారం భువనగిరి పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానికంగా బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా కో కన్వీనర్ పాదరాజు ఉమాశంకర్‌రావు ఈ ర్యాలీని ప్రారంభించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు సందానందం, భాస్కర్, బట్టు క్రాంతి, నీలం రమేష్, వైజయంతి, లక్ష్మీనారాయణగౌడ్, జనగాం నర్సింహాచారి, పోకల రవీందర్, రమేష్, శ్రీశైలం, మల్లిక, పట్నం దిలీప్, సతీష్, లక్ష్మణ్, సంతోష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో..

బీజేపీ మైనార్టీ మోర్చా నాయకుడు ఎండీ మహమూద్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా పాల్గొన్నారు.

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

చౌటుప్పల్: మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు చేపట్టిన హర్ ఘర్ తిరంగాలో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

యాదగిరిగుట్ట: బీజేవైఎం ఆధ్వర్యంలో బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్, నాయకులు రచ్చ శ్రీనివాస్, మందోజు నరేష్, సురేష్, ఆకుల దేవేందర్, బూడిద నవీన్, కర్రె శ్యాం, విజయ్, సందీప్, సూధగాని శివ తదితరులున్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

రామన్నపేట: ప్రతిఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మంగు నర్సింహరావు కోరారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో 80 అడుగుల పొడవైన జాతీయజెండాతో తిరంగా యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, యువమోర్చా అధ్యక్షుడు కంబాలపల్లి సైదులు, మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య రాపోలు నరేష్, జంగిలి సత్యనారాయణ, రాపోలు నరేష్, బండమీది సుధాకర్ రెడ్డి, గజ్జల రాము, రావుల నరేష్, స్వామి, నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రామకృష్ణ, రాజు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలో బుధవారం బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమ్మిడి ప్రకాష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, మండల అధ్యక్షుడు రాజు, దేవేందర్, రాజు, భాస్కర్, నర్సింహ, గిరిబాబు పాల్గొన్నారు.



భువనగిరిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు



గుట్టలో హర్ ఘర్ తిరంగా యాత్రను ప్రారంభిస్తున్న వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్.

స్వాతంత్ర్య సమరయోధుల ఫొటో ఎగ్జిబిషన్

భువనగిరిటౌన్: కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులపై బుధవారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఛాయ చిత్ర ప్రదర్శన (ఫొటో ఎగ్జిబిషన్) నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, కబడ్డీ, వాలీబాల్ పోటీల విజేతలకు భువనగిరి పురపాలక సంఘం చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి ఉన్నారు.

ఎంపీఓ కిషన్‌కు సన్మానం

మోటకొండూర్: మోటకొండూర్ ఎంపీఓగా విధులు నిర్వహించి రాజాపేటకు బదిలీ అయిన ఆవుల కిషన్‌కు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల కిషన్‌తో పాటు బదిలీ అయిన కార్యదర్శులు అశోక్, ప్రత్యూష, మల్లేష్, సోఫియాలను ఎంపీడీఓ జ్యోతి సన్మానించారు. అదేవిధంగా బదిలీపై యాదగిరిగుట్ట నుంచి మోటకొండూర్‌కు వచ్చిన ఎంపీఓ చంద్రశేఖర్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ యశోద, పద్మ, కార్యదర్శులు నందాల సాయి, కొక్కుల శ్రీనివాస్, కోటేశ్వర్, భవాని, స్వాతి తదితరులున్నారు.

యువ చైతన్య కళానిలయం కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో బుధవారం మోడెపు అశోక్ అధ్యక్షతన యువ చైతన్య కళానిలయం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఇటమోని బలరాం, ఉపాధ్యక్షుడిగా దొరగండ్ల రవి, గౌరవ అధ్యక్షులుగా ఇటమోని నర్సింహ, ఇటమోని పాండు, సిద్దగోని పాండు, ఇటమోని నరేందర్, కుతాడి ప్రభాకర్, కార్యదర్శిగా ఇటమోని శ్రీను, సహాయకార్యదర్శిగా సన్న శ్రీశైలం, క్రీడల కార్యదర్శిగా ఇటమోని మహేశ్, సభ్యులుగా కుతాడి సుధాకర్, బాలయ్య, భాస్కర్, లింగస్వామి ఎన్నికయ్యారు.

చెక్‌డ్యామ్ గండి పూడ్చాలి



కాలువను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి రూరల్: బునాదిగాని కాల్వ పరిధిలోని మొగ్దుంపల్లి దగ్గర ఉన్న చెక్ డ్యామ్‌కు పెట్టిన గండిని పూడ్చాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాల్‌రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో మొగ్దుంపల్లి కత్వను పరిశీలించారు. నమాత్‌పల్లి, నందనం, ఎర్రంబెల్లి చెరువులను నింపి రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యవర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, జిట్టా అంజిరెడ్డి, సురుపంగ ప్రకాష్, తోటకూరి మల్లేశం, అయితె రాజు, కిష్టయ్య, బీమనబోయిన ముత్యం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



వలిగొండలో మాట్లాడుతున్న గోపి

వలిగొండ: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక అన్నారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలో రజకులు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జూపెల్లి నగేష్, బండిరాల సుశీల, ఎలిమినేటి వెంకటేశం, మైసోల్ల మత్స్యగిరి, కేతురి రావి, అక్కెనపెల్లి గణేష్, వెలిమినేటి యాదగిరి, జహంగీర్, శ్రీనివాస్, సాయిలు, దేవరాజు, ఆంజనేయులు, శేఖర్, బాలరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంఘం సమావేశం

బొమ్మలరామారం: రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం బొమ్మలరామారం మండలంలోని తూంకుంట గ్రామంలో నిర్వహించిన మండల రజక వృత్తిదారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఎడిజర్ల భూపాల్, జూపల్లి భరత్, బాలకృష్ణ, మహేష్, అనిల్, జంగయ్య, గణేష్, లింగయ్య, పాపులు,భూములు,నగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మోత్కూరు: మోత్కూరు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోత్కూరులో స్టేట్ బ్యాంకు ఎదుట వాహనాల నిలిపేందుకు పార్కింగ్ స్థలం కేటాయించాలని కోరారు. మటన్, చికెన్ షెల్టర్ హౌస్‌లను ఊరు బయట ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నరసింహ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, మండల నాయకులు బయ్యాని రాజు, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు మరాఠి అంజయ్య, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి బొల్లు యాదగిరి, టీడీపీ మండల అధ్యక్షులు దామరోజు సత్యనారాయణచారి ఉన్నారు.